




# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

❖ చలం - **కదిలేది** (ఉయ్యాల ఊగడం)

నిశ్చలం - **కదలనిది** కానీ కదలడానికి **అవకాశం** ఉన్నది. (ఉయ్యాల ఆగడం)

అచలం - ఎట్టి **కదలిక లేనిదే** అచలం. (ఉయ్యాలకు ఆధారమైన కొక్కెం.Hook)

➡ అచలమే..... చలానికి, నిశ్చలానికి **ఆధారం.**

- రఘుగా (నామరూపాలు) **ఉన్నంతకాలం** చలం, నిశ్చలం రెండు ఉంటాయి.

  రఘును **దాటితే** ఉండేది అచలమే.

- చలం, నిశ్చలం కలిగిన నేను - **ఉన్నట్లున్న** నేను;

  అచలం కలిగిన నేను - **అసలైన** నేను.

❖ భయం - రాత్రి వేళ ఒంటరిగా ఉన్నప్పుడు కలిగేది భయం. (ఉదాహరణకు)

నిర్భయం - తెల్లవారగానే భయం కాస్త నిర్భయంగా **మారుతుంది.**

అభయం - ఎప్పుడూ భయమనే **ప్రసక్తే** లేదు.

➡ అభయమే.... భయానికి, నిర్భయానికి **ఆధారం.**

- బాలకృష్ణగా (నామరూపాలు) **ఉన్నప్పుడు** భయం, నిర్భయం రెండూ ఉంటాయి.

  బాలకృష్ణయే లేనప్పుడు ఈ రెండింటికి **చోటే** లేదు. మిగిలేది అభయమే.

- భయం, నిర్భయం కలిగిన నేను - **ఉన్నట్లున్న** నేను;

  అభయం కలిగిన నేను - **అసలైన** నేను.